News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :238 | ఖమ్మం | బుధవారం అక్టోబర్ 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బీసీ రిజర్వేషన్లపై బలమైన వాదనలు

- ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు, పార్టీ నేతలతో సమావేశం
- 'స్థానిక' టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని భేటీలో నిర్ణయం
- వ్యాఖ్యల వివాదంపై పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీసిన సీఎం




బీసీ రిజర్వేషన్ల పెంపు జీఓపై హైకోర్టులో బుధవారం జరిగే విచారణలో బలంగా వాదనలు వినిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కూడా ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తారని ఆయన చెప్పారు. ఇతర న్యాయకోవిదులతోనూ చర్చించాలని మంత్రులకు సూచించారు. మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రితో ముఖ్యమంత్రి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక, కులగణన వివరాలను శాస్త్రీయ విధానంలో సేకరించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీఓ జారీ చేసినట్లు ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. శాస్త్రీయ విధానంలో జనాభా వివరాలు సేకరించి రిజర్వేషన్లను పెంచినట్లు హైకోర్టులో ఆధారాలతో వివరించాలని సమావేశంలో నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార సరళిపై మంత్రులు, నేతలు తమ అభిప్రాయాలు చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్యారంటీ హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటి ప్రచారం చేయాలని సీఎం సూచించినట్లు నేతలు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో

వివరాలు 2లో..




## తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో

వివరాలు 2లో..





## ఫిజిక్స్ లో ముగ్గురికి నోబెల్

- భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్... క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు
- 2025 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన
- ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలను వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం
- జాన్ క్లార్క్, మైఖేల్ డివోరెట్, జాన్ మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డు
- కంటికి కనిపించే సర్క్యూట్‌లో క్వాంటం ప్రభావాల గుర్తింపు
- క్వాంటం టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌పై కీలక పరిశోధన
- క్వాంటం కంప్యూటర్ల అభివృద్ధిలో ఈ ఆవిష్కరణ ఓ మైలురాయి

వివరాలు 2లో..

## పుతిన్ కు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ



న్యూ దిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్ చేశారు. పుతిన్ 73 వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చిరకాలం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వ్యక్తిగతంగా తమ మధ్య ఉన్న స్నేహం, ఇరుదేశాల పటిష్ట ద్వైపాక్షిక సంబంధాల పై

వివరాలు 2లో..

## హిమాచల్‌ప్రదేశ్ బస్ ప్రమాదంలో 18కి చేరిన మృతుల సంఖ్య..

### ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ: హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో టూరిస్ట్ బస్సుపై కొండచరియలు విరిగిపడి 18 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మృతుల

వివరాలు 2లో..



## పొన్నం వ్యాఖ్యల కలకలం



- క్షమాపణలు చెప్పాలని లక్ష్మణ్‌కుమార్ డిమాండ్
- తన మాటల్ని వక్రీకరించారన్న ప్రభాకర్
- అడ్లూరితో ఫోన్‌లో మాట్లాడిన మీనాక్షీ నటరాజన్
- సీఎం ఆదేశాల మేరకు ఇద్దరు మంత్రులతో చర్చించిన మహేశ్‌కుమార్‌గౌడ్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో

వివరాలు 2లో..



## పశ్చాత్తాపం లేదు, దేవుడే చేయించాడు

- సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడిని సమర్థించుకున్న న్యాయవాది రాకేశ్ కిశోర్
- విష్ణు విగ్రహం పిటిషన్‌పై సీజేఐ వ్యాఖ్యల వల్లే దాడి చేశానని వెల్లడి
- చేసిన పనికి ఎలాంటి పశ్చాత్తాపం లేదని, క్షమాపణ చెప్పనని స్పష్టీకరణ
- ఈ పని దేవుడే చేయించాడంటూ సంచలన వ్యాఖ్యలు
- నిబంధనలకు విరుద్ధంగా బార్ కౌన్సిల్ తనను సస్పెండ్ చేసిందని ఆరోపణ

వివరాలు 2లో..

## ఏఐతో జాగ్రత్త..

### దుర్వినియోగం ఛాన్స్ ఎక్కువగా ఉంది..

- ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్
- ఏఐతో గొంతులు, గుర్తింపు మార్చి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరిక
- పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్
- ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉందని ధీమా



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల

వివరాలు 2లో..

## జనసంద్రమైన విజయనగరం..

### కన్నుల పండువగా పైడితల్లి సిరిమానోత్సవం

- విజయనగరంలో పైడితల్లి జాతర
- అమ్మవారి రూపంలో సిరిమాను పైనుంచి పూజారి ఆశీస్సులు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన వీధులు
- వేడుకలో స్వల్ప అపశ్రుతి.. కూలిన రాజకీయ నేతల వేదిక
- ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



వివరాలు 2లో..

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం

- హాజరైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, మజ్లిస్ సహా వివిధ పార్టీల ప్రతినిధులు
- పార్టీల ప్రతినిధులతో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం
- ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలతో ఉప ఎన్నికలు ఉంటాయని వెల్లడి

వివరాలు 2లో..



# ఏఐతో జాగ్రత్త..

మొదటి పేజీ తరువాయి

గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.%ఎతీఎ%', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు.అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

# పొన్నం వ్యాఖ్యల కలకలం

- మొదటి పేజి తరువాయి

విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు తన వ్యాఖ్యలను వక్రీకరించారని పొన్నం పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరుగుతోంది.

ఈ నెల 5న జూబ్లీహిల్స్ పరిధిలోని రహమత్‌నగర్‌లో జరిగిన ఓ సమావేశంలో మంత్రులు పొన్నం, వివేక్ పాల్గొన్నారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రావడం ఆలస్యమైంది. ఆయన రాక ఆలస్యంపై పొన్నం చేసిన వ్యాఖ్యలు మైక్ ఆన్‌లో ఉండటంతో బయటకు వినిపించాయి. తన బాడీ షేమింగ్‌పై పొన్నం క్షమాపణ చెప్పాలంటూ లక్ష్మణ్‌కుమార్ దీనిపై వీడియో విడుదల చేశారు. 'నాకు పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం రాదు. ఆ వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా.. పొన్నం తన తప్పు తెలుసుకుంటారని భావించాను.. కానీ, ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదు.. మంత్రి వివేక్ లాగా నా దగ్గర డబ్బులు లేవు. మాదిగలంటే చిన్న చూపా? ఆ సామాజికవర్గంలో పుట్టడమే నేను చేసిన తప్పా? నేను పక్కనుంటే వివేక్ ఓర్చుకోవడం లేదు, నేను కూర్చుంటే ఆయన లేచి వెళ్లిపోతున్నారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గేలను కలిసి ఈ పరిణామాలను వివరిస్తా' అని వీడియోలో పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ లక్ష్మణ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయం తనకు వదిలేయాలని భరోసా ఇచ్చినట్లు సమాచారం. సీఎం ఆదేశాలతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇద్దరు మంత్రులతోనూ మాట్లాడినట్లు తెలిసింది. ఇలాంటివి పార్టీకి నష్టం కలిగిస్తాయని.. ఇద్దరూ సహకరించుకుంటూ ముందుకు పోవాలని సూచించినట్లు తెలిసింది. తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని ఓ టీవీ ఛానల్‌తో పొన్నం పేర్కొన్నారు. కావాలనే కొందరు వక్రీకరించి వివాదాస్పదం చేశారన్నారు. ఈ విషయంపై అసలేం జరిగిందో మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వివరించానని, అక్కడితో ఈ వివాదం ముగిసిందన్నారు.

**మహేశ్‌కుమార్‌గౌడ్‌తో ఎమ్మెల్యేల భేటీ**

మంగళవారం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్‌తో లక్ష్మణ్‌కుమార్ సామాజికవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, లక్ష్మీకాంతరావు, కాలె యాదయ్య భేటీ అయ్యారు. ఇప్పటికే ఇద్దరు మంత్రులతో మాట్లాడానని, సమస్య సద్దుమణిగిందని మహేశ్‌కుమార్‌గౌడ్ వారికి తెలిపారు. బుధవారం మరోసారి మాట్లాడతానని వివరించారు.

**పీసీసీ సమావేశంలో సమసిపోతుందని భావిస్తున్నా: అడ్లూరి**

తనకు ఎదురైన బాధాకరమైన విషయం బుధవారం జరగనున్న పీసీసీ సమావేశంలో సమసిపోతుందని భావిస్తున్నానని మంత్రి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురిలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ పొన్నం వ్యవహరించిన తీరు, మాట్లాడిన భాష తనను బాధకు గురి చేసిందన్నారు. దీనిపై మహేశ్‌కుమార్‌గౌడ్, మీనాక్షి నటరాజన్‌లు బుధవారం తనను పిలిచారని.. అక్కడే ఈ అంశం సమసిపోతుందని భావిస్తున్నానన్నారు. ఈ అంశంలో దళిత సంఘాలన్నీ తనకు సంఘీభావం వ్యక్తం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. మరో మంత్రి వివేక్ స్పందించకపోవడం కొంత బాధకు గురి చేసిందన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ సహా పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.రానున్న ఉప ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలతో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

# తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

మొదటి పేజీ తరువాయి

మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు.నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# బీసీ రిజర్వేషన్లపై బలమైన వాదనలు

- మొదటి పేజి తరువాయి

అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని సమావేశంలో నిర్ణయించినట్లు వారు చెప్పారు. హైకోర్టు విచారణ అనంతరం వచ్చే తీర్పుపై తిరిగి పార్టీ నేతలు సమావేశమై స్థానిక ఎన్నికలపై చర్చించనున్నట్లు తెలిసింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రులకు రేవంత్‌రెడ్డి సూచించారు. సన్నాలపై బోనస్ చెల్లింపును కొనసాగించడానికి సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

**పార్టీ అంతర్గత అంశాలపై చర్చ**

ఈ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి... మీనాక్షి, భట్టి, మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నంలతో విడిగా భేటీ అయ్యాయి. పార్టీ అంతర్గత అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశిస్తూ సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై తలెత్తిన వివాదం గురించి ఆయన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేయాలని రేవంత్‌రెడ్డి, మీనాక్షి చెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.వాకిటి శ్రీహరి నివాసంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అనిల్‌కుమార్ యాదవ్, శంకర్, సురేశ్ శెట్కార్, వీహెచ్, కేశవరావు, మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్‌ఠాకూర్, పొన్నం, కొండా సురేఖ, విజయలక్ష్మి తదితరులు

**జూబ్లీహిల్స్‌కు నలుగురి పేర్లకు ఆమోదం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై మంగళవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డితో మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ జూమ్ సమావేశంలో మాట్లాడారు. ఎన్నికకు ఇన్‌ఛార్జులుగా ఉన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్‌లు నలుగురు నేతల పేర్లను టికెట్ కోసం సిఫార్సు చేసినట్లు సీఎంకు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. నవీన్‌యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డిల పేర్లకు సీఎం ఆమోదం తెలపడంతో వెంటనే ఏఐసీసీకి పంపించారు. బుధ, గురువారాల్లో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలించి... నలుగురిలో ఒకరిని అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలున్నాయి. బీసీ వర్గానికి చెందిన వ్యక్తికే టికెట్ ఇవ్వాలని రాష్ట్ర నేతలు సూచించినట్లు తెలుస్తోంది.

**బీసీ నేతలు, మంత్రుల సమావేశం**

బీసీ రిజర్వేషన్ల పెంపు జీఓపై హైకోర్టులో బుధవారం జరిగే విచారణలో బలమైన వాదనలు వినిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ బీసీ ముఖ్యనేతలు, మంత్రుల సమావేశం

జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఎంపీలు సురేశ్ శెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, శంకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి మాజీ ఎంపీ వీహెచ్, చరణ్‌కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ లో ముగ్గురికి నోబెల్

భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి-2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది.

క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను సైతం దాటుకుని వెళ్ళగలదు. దీనినే 'టన్నెలింగ్' అంటారు. అయితే ఇలాంటి వింత ప్రవర్తనలు కేవలం సూక్ష్మ ప్రపంచానికే పరిమితమని ఇప్పటివరకు భావించేవారు. కానీ, ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్యలో చేసిన ప్రయోగాలతో ఈ అభిప్రాయాన్ని మార్చేశారు. వారు సూపర్ కండక్టర్లతో, మధ్యలో ఒక విద్యుత్ నిరోధక పొర (జోసెఫ్‌సన్ జంక్షన్) ఉండేలా ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ సర్క్యూట్‌ను రూపొందించారు.ఈ సర్క్యూట్‌లో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు, అందులోని కణాలన్నీ కలిసి ఒకే 'స్థూల కణం'గా ప్రవర్తించడాన్ని వారు గమనించారు. ఈ స్థూల కణం, ఎలాంటి అడ్డంకి లేకపోయినా క్వాంటం టన్నెలింగ్ ద్వారా సున్నా వోల్టేజ్ స్థితి నుంచి బయటపడటాన్ని వారు నిరూపించారు. అలాగే, ఈ వ్యవస్థ నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడాన్ని (ఎనర్జీ క్వాంటైజేషన్) కూడా ప్రయోగాత్మకంగా చూపించారు.

ఈ ఆవిష్కరణపై నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ స్పందిస్తూ, "శతాబ్దాల నాటి

క్వాంటం మెకానిక్స్ నిరంతరం కొత్త ఆశ్చర్యాలను అందిస్తుండటం అద్భుతంగా ఉంది. అన్ని డిజిటల్ టెక్నాలజీలకు క్వాంటం మెకానిక్సే పునాది కాబట్టి ఇది ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు. ఈ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని శాస్త్ర ప్రపంచం భావిస్తోంది.

# పశ్చాత్తాపం లేదు, దేవుడే చేయించాడు

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసినందుకు తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని న్యాయవాది రాకేశ్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఓ విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన పిటిషన్‌పై సీజేఐ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, అందుకే ఈ చర్యకు పాల్పడ్డానని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు.

**దేవుడి కోసమే దాడి చేశా.. క్షమాపణ చెప్పను**

సెప్టెంబర్ 16న మధ్యప్రదేశ్‌లోని జవారీలో ఉన్న ఏడడుగుల విష్ణుమూర్తి విగ్రహం పునరుద్ధరణపై సీజేఐ ముందు పిటిషన్ విచారణకు వచ్చిందని రాకేశ్ కిశోర్ గుర్తుచేశారు. ఆ సమయంలో "వెళ్లి మీ దేవుడినే ఏదైనా చేయమని అడగండి" అంటూ సీజేఐ వ్యాఖ్యానించడం తనను కలచివేసిందన్నారు. "న్యాయం చేయకపోయినా పర్వాలేదు కానీ, నమ్మకాలను ఎగతాళి చేయకూడదు. పిటిషన్‌ను తిరస్కరించడం అన్యాయం" అని ఆయన పేర్కొన్నారు. తాను హింసకు వ్యతిరేకినని, అయితే ఒక సాధారణ పౌరుడు ఎందుకిలా చేశాడో ఆలోచించాలని అన్నారు. "నేను ఏ మత్తులోనూ లేను. ఆయన చర్యకు ఇది నా ప్రతిస్పందన మాత్రమే. నాకు భయం లేదు, పశ్చాత్తాపం లేదు. క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు. ఈ పని దేవుడే చేయించాడు. నన్ను జైలుకు పంపినా, ఉరితీసినా అది ఆయన చిత్తమే" అని రాకేశ్ కిశోర్ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం, గుర్తింపు ప్రమాదంలో ఉన్నాయని, ప్రజలు తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

**బార్ కౌన్సిల్ నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ**

తనను బార్ కౌన్సిల్ సస్పెండ్ చేయడంపైనా రాకేశ్ కిశోర్ స్పందించారు. న్యాయవాదుల

చట్టంలోని సెక్షన్ 35 ప్రకారం, క్రమశిక్షణా కమిటీని ఏర్పాటు చేసి, నోటీసు ఇచ్చి, తన వాదన విన్న తర్వాతే చర్యలు తీసుకోవాలని, కానీ బార్ కౌన్సిల్ ఆ నిబంధనలను ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు.

**దాడిని తీవ్రంగా ఖండించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్**

ఇక, సీజేఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మంగళవారం సుప్రీంకోర్టు ఎదుట నిరసన తెలిపింది. ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా అభివర్ణించింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.

# పుతిన్ కు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ

మొదటి పేజీ తరువాయి

కూడా ఉభయులూ మాట్లాడుకున్నారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘాటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇంధనం, రక్షణ, అంతరిక్ష సహకారం, ఇరుదేశాల ప్రజల మధ్యనున్న మైత్రీ సంబంధాల పై ఉభయ నేతలు చర్చించారు. న్యూక్లియర్ ఎనర్జీ, రక్షణ పరిశ్రమల భాగస్వామ్యం సహా పలు వ్యూహాత్మక ప్రాజెక్టులు ఊపందుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండియా-రష్యా 23 వ వార్షిక సదస్సుకు పుతిన్ ను ప్రధాని మోదీ ఆహ్వానిస్తూ, ఆయన రాక కోసం ఎదురుచూస్తున్నట్టు తెలియజేశారు. భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు పుతిన్ డిసెంబర్ 5-6 తేదీల్లో ఇండియాకు రానున్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో పుతిన్ ఇండియా పర్యటనకు రానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల కాలంలో మోదీ, పుతిన్ రెండుసార్లు సమావేశమయ్యారు. కజాన్‌లో జూలైలో జరిగిన బ్రిక్స్ సదస్సు లోనూ, చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ ఉభయనేతలు భేటీ అయ్యారు.

# హిమాచల్‌ప్రదేశ్ బస్ ప్రమాదంలో 18కి చేరిన మృతుల సంఖ్య..

మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్?గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం అందించనున్నట్లు తెలిపింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని హిమాచల్?ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది కేంద్రం.

హిమాచల్ బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా రియాక్ట్ అయిన మోడీ.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ప్రమాదంలో భారీగా ప్రాణనష్టం సంభవించడం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరుపున రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. అలాగే.. క్షతగాత్రులకు రూ. 50 వేలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని పేర్కొన్నారు.

కాగా, హిమాచల్ ప్రదేశ్?లో మంగళవారం (అక్టోబర్ 7) రాత్రి ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. బిలాస్ పూర్ జిల్లాలోని బల్లు వంతెన సమీపంలో పర్యాటకులతో వెళ్తోన్న టూరిస్ట్ బస్సుపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 18 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. మరికొందరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఘటన స్థలంలో హిమాచల్ పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. బస్సుపై పడ్డ శిథిలాలు, బురదను తొలగించి ప్రయాణికులను రెస్క్యూ చేస్తున్నారు.

## భార్యను చంపిన వ్యక్తి ఆత్మ హత్య..!!



**అక్టోబర్ 07 (సి కె న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలపరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ కాలనీ గ్రామ నివాసి ధరావత్ గోపీ తన భార్య అయిన సునీత ను అనుమానంతో అతికిరాతకంగా చంపి పత్తి చేనులో పడేసిన వ్యక్తి గోపి మనస్థాపానికి గుర్రై రాజారావుపేట గ్రామ సమీపంలోని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినారు.

## విద్యను అభ్యసించడానికి తమ కష్టాన్ని,ఇష్టంగా మార్చి,ఎంబీబీఎస్ ఉత్తీర్ణులైన వీర వనితలు,







**అక్టోబర్ 07 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని చందర్ నాయక్ తండా కు చెందిన రుక్మిణి బాయి పుసింగ్ నాయక్, దంపతులు బీద కుటుంబానికి చెందినవరు.జీవన ఉపాధికై అతి కష్టతరమైన జీవితాన్ని, వైద్య ఆరోగ్యశాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తూ,తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్న దృఢ సంకల్పంతో తరచుగా తమ కుమార్తెలను విద్యను అభ్యాసించాలని అంటూ ఉండేవారు. ఫుల్ సింగ్ నాయక్, ఇద్దరు కుమార్తెలు అర్చన,అమూల్య, సంగారెడ్డి జిల్లా లోని సిర్గాపూర్ మండలంలోని మారుమూల చెందర్ నాయక్ తండాకు చెందిన వారు.ఈ తాండాకు రాకపోకలకై దారి లేనటువంటి సమయంలో విద్యను అభ్యసించడానికి కష్టానికి ఇష్టంగా, ఇరువురు ఉన్నతమైన విద్యను అభ్యసించి మట్టిలో మాణిక్యంల ఎంబీబీఎస్ లో ఉత్తీర్ణులయ్యారు. అర్చన,1వ తరగతి నుంచి 2వ తరగతి బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్,3వ తరగతి నుంచి 10వ తరగతి క్లాస్ బెస్ట్ గౌట్ సీట్.ఎస్టి జోసాప్. సంగారెడ్డి,ఇంటర్ శ్రీ చైతనయ్య,రుద్రారం బ్రాంచ్ 10త్ మర్క్స్ 9.8%,ఇంటర్ మర్క్స్ 979%,నీట్ యూజీ 384%, ఎంబీబీఎస్ గవర్నమెంట్ కన్వీనర్ కోట సీట్
అరుంధతి మెడికల్ కాలేజీ దుండిగల్ హైదరాబాద్,లో ఉత్తీర్ణత సాధించారు. అమూల్య,1వ తరగతి నుంచి 4వ తరగతి బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్,5వ తరగతి నుంచి 10వ తరగతి రెసిడెన్షియల్ స్కూల్ హెూతి కె,జహీరాబాద్,10త్ మార్క్స్ 9.5%,
ఇంటర్ మర్క్స్ 989%,
నీట్ యూజీ మర్క్స్ 428%,అల్ ఇండియా ర్యాంక్ 158012 ఎంబీబీఎస్ గవర్నమెంట్ కన్వీనర్ కోట సీట్ గోట్ మెడికల్ కాలేజీ సూర్యాపేట,లో ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా తాండవాసులు, బంధుమిత్రులు,వారిని అభినందిస్తున్నారు.

## ఎర్రగుంట పీహెచ్సీలో ఆశా డే.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో జయలక్ష్మి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చంద్రుగొండ ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 07,**అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అక్టోబర్ 7 ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో నవజాత శిశు మృతితరాన్ని తగ్గించడానికి ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి గర్భవతిని త్వరితంగా నమోదు చేయాలని, అలాగే ప్రతి గర్భవతికి తప్పని సరిగా నాలుగు ప్రాసవ ముందస్తు తనిఖీలు.ఎచ్వీఎల్సీ పరీక్ష చేయించాలన్నారు. ఇది వైద్యాధికారులు ఫ్రంట్‌లైన్ వర్కర్లు కలిసి నిర్వహించాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు.అలాగే, ప్రస్తుత కాలంలో వెక్టర్ వ్యాధులు (దోమల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో డ్రై డే నిర్వహించాలి ప్రజల్లో జాగ్రత్తలు, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో వైద్య అధికారి డా. ప్రియాంక ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బలమున్న స్థానాల్లో సిపిఎం పోటీ...

- కలిసి వచ్చే వారితో సర్దుబాట్లు...
- పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ యంత్రాంగం కృషి చేయాలి...
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 07,** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని బలమున్న ప్రతిచోట కచ్చితంగా సిపిఐఎం పోటీ చేస్తుందని పోటీ చేసిన ప్రతి సిపిఐ ఎం అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పనిచేయాలని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక చందద్రావు భవనంలో ఎం.బి. నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏజే రమేష్ హాజరై మాట్లాడారు. గతంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పనిచేసిన సిపిఐఎం ప్రతినిధులు నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించాలని ఏ ఒక్క అవినీతి మరక లేకుండా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో నిజమైన స్వచ్ఛమైన ప్రజా పాలన అందించేందుకు సిపిఎం పార్టీ కలిసి వచ్చే లౌకిక శక్తులను కలుపుకొని ముందుకెళ్తుందని అన్నారు. ఎవరితో పొత్తులున్నా లేకున్నా పార్టీ సంస్థాగతంగా బలమున్న ప్రతిచోట అభ్యర్థులను నిలబెడుతుందని ఆయా అభ్యర్థుల గెలుపుకి పార్టీ యంత్రాంగం నిరంతరాయంగా కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థలలో మతతత్వ పార్టీలకు చోటునివ్వద్దని ఆయన కోరారు. స్థానిక సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న సిపిఎం అభ్యర్థులను ఈ ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు. ఐదు సంవత్సరాలపాటు మన తలరాత నిర్ణయించే అమూల్యమైన ఓటుని కులానికో, మతానికో ప్రాంతానికో ముడిపెట్టి అమ్ముకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ఎస్డిపి రోజ్ నకరికంటి నాగరాజు జీవనజ్యోతి సంద్ర భూపేంద్ర ఎస్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** :మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాకవి వాల్మీకి
ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు.
అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 07,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీ కి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3 టౌన్ సీఐ శివప్రసాద్ సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయము నందు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద మంగళవారమున మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పి,పి) కే. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిధులుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ డైరక్టర్ (పి,పి) కే.వెంకటేశ్వర్లు, శాఖాధిపతులు, అధికారులు మరియు ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో పూలతో ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సంధర్భముగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మన సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని తెలిపారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాసం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని తద్వారా మనతో పాటు మన కుటుంబాన్ని సమాజం యొక్క అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహిస్తామని తెలిపారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ డైరక్టర్(పి, పి) కే.వెంకటేశ్వర్లు తో పాటు సిఎంఓఏఐ అధ్యక్షుడు టి.లక్ష్మీపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం ( పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏజే మురళీధర రావు, జిఎం(ఆర్, డి) ఎం.కనకయ్య, జిఎం(ఎఫ్, ఏ) ఎం. సుబ్బా రావు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, సెక్రెటరీ (సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జిఎం ( ఐ , పిఎం) ఎం .శ్రీహరి, ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం( పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్య నారాయణ కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## తపస్ విద్యా సదస్సు కు హాజరైన మెదక్ తపస్ నాయకులు



**అక్టోబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట / అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షణిక్ మహా సంఘ్ (తపస్) ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో అక్టోబర్ 5 నుండి 7 వరకు జామ్ డోలి లోని కేశవ విద్యా పీఠం లో జరుగు జాతీయ విద్యా సదస్సు కు మెదక్ జిల్లా నుండి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తిరునగిరి నర్సింలు, రాజేశ్వర్, మెదక్ డివిజన్ ఇంచార్జ్ మార్గం రాజు, మల్లేశం, మధుమోహన్, సిద్ధూ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
ఈ సదస్సు లో జాతీయ నూతన విద్యా విధానం, సిపిఎస్ రద్దు, ఎస్జీటీ ఉపాధ్యాయులకు యం. ఎల్. సి. ఓటు హక్కు, టెట్ మినహాయింపు, జి ఓ 317, విద్యారంగం లో నూతన ఆవిష్కరణలు, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పై పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు.

## భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి .ఆర్ గవాయ్ పై దాడి

**తీవ్రంగా ఖండిస్తూ కొత్తగూడెం జిల్లా న్యాయవాదులు విధుల బహిష్కరణ**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 07,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు న్యాయవాదులు, భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి .ఆర్ . గవాయ్ పైన సోమవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం తమ విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన ఈ దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా మేము భావిస్తున్నాము. ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు ఈ తరహా ఘటనలు ప్రమాదకరమని మేము హెచ్చరిస్తున్నాము అని తెలిపారు.జిల్లా కోర్టు గేటు వద్ద న్యాయవాదులు నిరసన ప్రదర్శిస్తూ, నినాదాలతో ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జే . గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, కె . కృష్ణ ప్రసాద్, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్,న్యాయవాదులు ఊటుకూరి పురుషోత్తం రావు, పి. నిరంజన్, ఎస్. విజయ్ భాస్కర్ రెడ్డి, అత్తులూరి మనోరమ, గడదీసి కాంతయ్య, సంగు ఉపేందర్, ఉమ్మడి శాంత, ఎర్రపాటి కృష్ణ, తిరునగరి వెంకటేశ్వర్లు, పాల రాజశేఖర్, వడ్లకొండ హరి, ఉప్పు శెట్టి సునీల్ కుమార్, మారపాక రమేష్, కే. శ్రీధర్, పాతూరి పాండురంగ విటల్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
8 అక్టోబర్ 2025
cknews7484@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయం.

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- పాల్వంచ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొత్వాల విస్తృత పర్యటన.
- కొత్వాల నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీలో చేరికలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 07,**
మారుమూల ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు, చంద్రలగూడెం, రేగులగూడెం, బంజర, లక్ష్మీదేవిపల్లి, నరసింహ సాగర్, మల్లారం, మందెరకాలపాడు, మొండికట్ట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ రెడ్డి గూడెం యానంబైల్ గ్రామాలలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు విస్తృత పర్యటించారు.
ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల లో కొత్వాల మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలవాలని కొత్వాల కోరారు. కాంగ్రెస్ లో చేరిన లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ పాల్వంచ మండలం ఉల్వనూరు పర్యటన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బిక్షం తోపాటు ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్ పి మాజీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జేపీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వాసం మంగయ్య, జమ్ముల రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ముగితే ముసలయ్య, బరిపటి ఆనంద్, తౌడోజు బ్రహ్మచారి, మాజీ ఎంపీపీ వర్స నారాయణ, వజ్జా నరేష్, కొర్సా వెంకటేశ్వర్లు, షార్వ సురేష్, రాపోలు రవి, దూలం భారత్, రెడ్డి శ్రీను, కట్టా సోమయ్య, గంధం రామారావు, పరమేష్, పడిగె కోటేశ్వరరావు, కాలం సంజీవరావు, కాలం రాజు, కొర్సా విజయ, సుమలత, గోపాల్, కందుకూరి శ్రీను, బండారి వేణు, రౌతు చంద్రయ్య, తండా సూరయ్య, శెట్టిపల్లి రమాదేవి, యాకిరెడ్డి, నరేష్, పొట్టెయ్య, సామా జనార్ధనరెడ్డి, భద్రా రెడ్డి, సర్పాల లింగయ్య, బుడ్గామ్ కిరణ్, బొశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ సబ్బతి విష్ణుమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**గుండెపోటుతో మరణించిన డిఎస్పీ విష్ణుమూర్తి పార్థివ దేహానికి జూలూరుపాడులోని వారి స్వగృహానికి వెళ్లి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారె.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 07,**ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహానీయుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని ఆయన చూపిన ధైర్యం త్యాగం నేటికీ తరానికి స్ఫూర్తి అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.

# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని కండించాలి.



- సిజెఐ గవాయ్ దాడి ఘటన న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర.
- దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య.
- సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**కొత్తగూడెం : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయ వ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గౌనె మని, నాయకులు మ్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె ధర్మరాజు, గౌనె సురేష్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 07,** జిల్లా ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్య నారాయణ,ఆర్ఐలు సుధాకర్,లాల్ బాబు, కృష్ణారావు మరియు కార్యాలయ ఏవో మంజ్యా నాయక్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేనిదీపావళి సామాను పట్టివేత.



అనుమతులు లేని దీపావళి సామాన్లు పట్టుకున్న పోలీసులు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07,**భద్రాచలం పట్టణంలోని సీతారాం నగర్ కాలనీ గ్యాస్ గోడౌన్ ప్రక్కన ఓ గోడంలో అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు ఉంచారు పోలీసుల కు అందిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా సుమారు రెండు లక్షల పైచిలుకు దీపావళి సామాన్లు దొరికాయి ఈ దీపావళి సామాన్లు ఎటువంటి అనుమతులు లేకుండా చతిస్గడ్ రాష్ట్రం నుంచి దిగుమత్తు చేసుకున్నట్లుగా సమాచారం భద్రాచలం పట్టణంలో దీపావళి సామాన్లు అనుమతులు లేకుండా తీసుకురావడం పట్ల స్థానిక ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు చాకచక్యంగా సమాచారం మేరకు అనుమతులు లేకుండా భద్రపరచిన దీపావళి సామాన్లను పట్టుకోవడం పట్ల పోలీసులను పలువురు పట్టణ ప్రజలు ప్రశంసలు తెలిపారు

# భారత అత్యున్నత ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేదు. సామాన్యుడి పరిస్థితి ఏంటి?..........

- ఖేడ్ బార్ అసోసియేషన్ న్యాయవాది అలిగే జీవన్.

**అక్టోబర్ 07 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై దాడికి యత్నించిన వ్యక్తిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఖేడ్ బార్ అసోసియేషన్ సభ్యులు, సామాజిక ఉద్యమ నేత అలిగే జీవన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న లాయర్ రాకేష్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై తనను అడ్డుకున్నారు.
భారత దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈ ఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలని కోరుతూ,
మన దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవని అన్నారు. ఇది మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజని ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్.గవాయ్ గారికి దేశ ప్రజలు మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. న్యాయవాది,అలిగే జీవన్ పత్రిక ప్రకటనలో వెల్లడించారు



# 42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను జీర్ణించుకోలేక.

- అనగాతొక్కుతున్న రెడ్డి సంఘాలు - సాయిని యాదగిరి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 7.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, బీసీలు వలిగొండ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ బీసీలమంతా గత సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలిసినదే, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికిక్షేత్రస్థాయిలో ప్రజాఉద్యమానికిపూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం సిపిఎం గర్దాసు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, ఆలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# సిజెఐ బి ఆర్ గవాయి గారి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

- ఇలాంటి సంఘటనలు పురావతం కాకుండా చర్యలు తీసుకోవాలి మామిడి వెంకట్ రెడ్డి ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వడిగొండ గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి ఆర్ గవాయి గారి పై ఒక న్యాయవాది విచక్షణ రహిత దాడి జరపడం, న్యాయవాది గారు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి గారికి చెప్పులూ విసరడం హేయమైన చర్యని ఆల్ ఇండియా లాయర్లను ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు భువనగిరిలో బోల్లెపల్లి కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ప్రతి పౌరునికి మాట్లాడే స్వేచ్ఛ భావాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉన్నదని భారతదేశం సనాతన ధర్మంపై కామెంట్లను సహించదని చెప్పడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని వారు అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి వాక్కు స్వాతంత్రం ఇవ్వడం జరిగిందని తమకు తోచిన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందని వారు అన్నారు. న్యాయమూర్తుల స్వతంత్రత్వంపై నేరమైన దాడిగా, భారత రాజ్యాంగ బేసిక్ సిద్దాంతాలలో ఒకటైన సెక్యులరిజం నైతికతను భంగం చేసిన చర్యగా చూడాలని. ఈ సంఘటనపై సమగ్ర, న్యాయపరమైన విచారణ జరప లని, ఆ దురాచారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఆయన అన్నారు
ఇలాంటి చర్యల ను గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి గారు ధైర్యంగా ప్రస్థావనలు కొనసాగించి, తమపై ఇలాంటి దాడులు సంభవించకుండా తాము చివరి వ్యక్తి అవుతారని ప్రకటించడం వారిని కమిటీ అభినందించింది.
యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలకు ఈ ఘటన పై సంఘటిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య సహాయ కార్యదర్శి యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి, జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి హామీద్,గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాం.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్. 7.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. నల్గొండ రంగారెడ్డి జిల్లా కు సంబంధించిన యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా ఆర్గనైజర్ మహమ్మద్ రఫత్ ఆధ్వర్యంలో.
విద్యార్థిని విద్యార్థులు మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో సిల్వర్ బహుమతి సాధించినారు.
కబడి పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన వీరికి అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ మెడల్స్ అందచేసినారు మీరు వాసవి జూనియర్ కాలేజీ కి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు.
వీరికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చింది వీరికోచరు మహమ్మద్ రాఫత్ ను అభినందించినారు.
కోచరు మాట్లాడుతూ రాబోయే స్పోర్ట్స్ లో జాతీయస్థాయిలో వీరికి గోల్డ్ మోడల్స్ వచ్చే విధంగా కోచిగా ప్రయత్నం చేస్తానని మీడియా ద్వారా మాట్లాడినారు.









## చేగుంట నూతన సొసైటీ చైర్మన్ ను సన్మానించిన, మెడికల్ అసోసియేషన్ సభ్యులు



**అక్టోబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట :** మెడికల్ అసోసియేషన్ సభ్యులు, నూతనంగా ఎన్నికైన చేగుంట పిఏసిఎస్ చైర్మన్ అయిత రఘురాములు చేగుంట సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున వారిని మెడికల్ అసోసియేషన్ సభ్యులు. చేగుంట మండలం, నార్సింగి, చిన్న శంకరంపేట్ ఉమ్మడి మండలాల మెడికల్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మరియు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తొడుపునూరి రాజు ఆదేశాల మేరకు ఉమ్మడి మెడికల్ అసోసియేషన్ సభ్యులు మరియు చేగుంట సహకార సంఘం ( సొసైటీ) అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయిత రఘురాములు ను, మంగళవారం నాడు చేగుంట లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోపాల్, డాక్టర్ రమేష్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, సత్యం, ఆంజనేయులు, శ్రీనివాస్, మధు, లక్ష్మణ్, ప్రకాష్, అఖిల్, భాస్కర్, రమేష్, రమణ, మధు, బొమ్మ కృష్ణమూర్తి, సోమరాజు, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ద

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి,

- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్



**అక్టోబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ సందర్శించారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, గర్భిణీలకు సాధారణ ప్రసవం పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి అనిల్ కుమార్, అని సోద్దిన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, స్వాతి,ఏఎన్ఎం లు జ్యోతి, భాగ్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలి

- లింగాల కమల్ రాజ
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్







**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చింతకాని మండల నాయకులతో సమావేశం అయ్యారు స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, రైతు నాయకులు మంకేన రమేష్,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, రైతు నాయకులు గడ్డం శ్రీను, సొసైటీ చైర్మన్ తాత ప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు, యువజన నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు, మాజీ సర్పంచ్ చట్ల సురేష్, యువజన నాయకులు కోపూరి నవీన్, నమవరం మాజీ సర్పంచ్ కొండలు, తిరుమలాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు, మైనార్టీ నాయకులు శిలర్, కొదుమూరి పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు,ప్రొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు రంగారావు, లచ్చ గుడెం గ్రామ శాఖ గురిజాల కృష్ణయ్య తదితర చింతకాని మండల %దీ=ూ% పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు...

- పదవులు కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు
- తమ హక్కుల కొరకు ఢిల్లీ వరకు పోరాడుతామంటున్న నాయకులు




**పలమనేరు,అక్టోబర్ 7, (సీ కే న్యూస్)** పలమనేరు: కొలమాసనపల్లి గ్రామం నందు వాల్మీకి సంఘ నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున వాల్మీకి జయంతిని అట్టహాసంగా జరిపారు. ఈ సందర్భంగా పలమనేరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. భాస్కర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకులకు పదవులు కట్టబెట్టారు ఇందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ్లను సాధించుకున్నామంటే అది వాల్మీకి సంఘ కులస్తుల ఐక్యత వలన వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయపరంగా ఏ పార్టీలో ఉన్నా సరే వాల్మీకి కులస్తుల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి భావితరాల వారికి బాటలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం పల్లె నుండి ఢిల్లీ వరకు తమ హక్కుల కొరకు పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ పలమనేరు నియోజకవర్గ మరియు ఐదు మండలాల నాయకులు, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కె. రాజన్న, బైరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు నాగరాజా, మాజీ సర్పంచులు గంగప్ప, చలపతి, రామచంద్ర నాయుడు, టీచర్ గురుమూర్తి, నరసింహులు, మునస్వామి, గణపతి నాయుడు, టి. ఎన్. బాలాజి, సెల్వ, గణేష్, ఆనంద్, హరిప్రసాద్, మురళి, వీరభద్ర, మాజీ ఎం.పి.పి భాస్కర్ తదితర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల తరుపున పోరాడే పార్టీ సిపిఎం అభ్యర్థులను గెలిపించండి



దాసరి పాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించాలని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు

ఈ రోజున ఆత్మకూరు మండల సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం వంటి పెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగానే వచ్చినాయి అని అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందని నేటి ప్రభుత్వాలు వాటి అమలను సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ సమస్యల వలయంలోకి నెట్టడం జరుగుతుందని స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పెన్షన్లు లేక రైతుబంధు అమలుగాక రుణమాఫీ అమలు కాకుండా సమస్యలు ఎదుర్కొట్టిన ప్రజలను ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు సిపిఎం పార్టీ నిర్వహించడం జరుగుతా ఉందని పోరాట ఫలితంగా అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయని స్థానికంగా జరుగుతున్న సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డ్ మెంబర్లు ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేని పార్టీలను ఎండగట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం గుణమైన స్వామి తుమ్మల సత్యనారాయణ రెడ్డి నాయిని కృష్ణారెడ్డి నాయిని రామ్ రెడ్డి చెరుకు మల్లేశం మల్లెల శ్రీశైలం తుమ్మలగూడెం యాదయ్య భాషా బోయిన రాములు కందడి వెంకటరెడ్డి పొనగాని బిక్షపతి రేసు యాదిరెడ్డి ఏ నాగయ్య ఎరుకల పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## KHR ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు (యం):- ఈ రోజు తుక్కాపురం గ్రామంలో సామ పావని గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ?5000/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయటం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు సామ బుచ్చి రెడ్డి,ఎరుకల బాల నరసయ్య చిక్కిరి రవి సంగపాక బాల నర్సయ్య వారల మల్లా రెడ్డి సామ కృష్ణ రెడ్డి సామ మహేందర్ రెడ్డి సుడి నర్సిరెడ్డి సామ శ్రీనివాస్ రెడ్డి నరేష్ కల్వల నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ లోకల్ గైడ్ రిపోర్టర్ పట్నం శ్రీనివాస్



**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 7:** దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ యువకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొడంగల్‌లో తన సొంత ఊరికి దసరా సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. షాద్‌నగర్‌కు చెందిన లోకల్ గైడ్ రిపోర్టర్ రిపోర్టర్ పట్నం శ్రీనివాస్

## ఎంబీబీఎస్ సిట్ సాధించిన నిరుపేద విద్యార్థినిలకు చేయూత...

**తల్లాడ అక్టోబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఇటీవల దేశ వ్యాప్తంగా నిట్ పరీక్ష ఫలితాల్లో తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల సంధ్యరాణి అదే విదంగా ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన మేడి నాగేశ్వరి అనే నిరుపేద విద్యార్థినిలు ఎంబీబీఎస్ సీటు సాధించారు,ఇంత వరకు బాగానే ఉన్నా ఎంబీబీఎస్ చెయ్యడానికి ఆ విద్యార్థినిలకు ఫీజ్ చెల్లించే పరిస్థితి లేకపోవడంతో అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు, ఈ తరుణంలో కొత్తగూడెం అమృత హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ ఇరుకు బాబూరావు దృష్టికి తీసుకొని వెళ్లగా మంగళవారం డాక్టర్ బాబూరావు సతీమణి డాక్టర్ జయ శ్రీ చేతుల మీదగా గొడ్ల సంధ్యరాణి కి 15 వేల రూపాయలు,మేడి నాగేశ్వరి కి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించి విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఇంకా రానున్న రోజుల్లో మరింత సహాయం చేస్తానాని భరోసా ఇచ్చారు ,డాక్టర్ జయ శ్రీ మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులు పేరు తెస్తూ రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం పొంది నిరుపేదలకు వైద్య,ఆర్థిక పరంగా సహాయం చెయ్యాలని విద్యార్థినిలను ఆశీర్వదించారు..వీరి వెంట తంబర్ల పుల్లారావు, కొమ్మిగిరి వినోద్, విద్యార్థిని తల్లిదండ్రులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు..




## ఇంజనీరింగ్ షాప్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఆస్తి నష్టం



**అక్టోబర్ 07 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలోని డిఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ లో మంగళవారం సాయంత్రం షాక్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదం వల్ల డి ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని ముస్తఫా అహ్మద్ ఫైర్ స్టేషన్ కి కాల్ చేసి తెలుపగా వారు వెంటనే వచ్చి మంటలు ఆర్పినారు. డి ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని ముస్తఫా అహ్మద్ మాట్లాడుతూ సుమారుగా రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినదని వారు తెలిపారు,

## అప్పుల బాధతో, యువ రైతు ఆత్మహత్య



**అక్టోబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట:** అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువరైతు, వివరాల ప్రకారం చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన వట్టెం రమేష్ వయస్సు 32 సం, లు, తండ్రి కీర్తిశేషులు సత్తయ్య, కులం యాదవ,వృత్తి వ్యవసాయం రమేష్ తన సంసార విషయంలో అప్పులు అయినాయి అని తరచూ భార్యాభర్తలు గొడవ పడుతుండగా తేదీ 04. 10 2025 నాడు అర్ధరాత్రి 1:00 సమయంలో తన ఇంట్లో, గుర్తు తెలియని పురుగుల మందు తాగ గా హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 07,10,25 మంగళవారం నాడు మరణించినాడు ఇట్టి విషయంలో మృతిని మామ అయిన ఏశం కిషన్, తండ్రి బాల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది,

## ఫారుక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ అభియాన్ పోషణ మాసం

● ముఖ్య అతిథిగా సూపర్ వేజర్ వెంకటమ్మ



**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 7:**షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ లోని 13.వ అంగన్వాడీ సెంటర్ లో పోషణ అభియాన్ పోషణ మాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య ముఖ్య అతిథిగా సూపర్ వేజర్ వెంకటమ్మ హాజరై ఆమె మాట్లాడుతు తల్లులకు పిల్లలకు బయట తిన్ను బండ్డారాలు తినిపియ్యకూడదని సూచనలు చేశారు. మంచి పోషకాఆహారం తినిపించాలని తల్లులకు తెలియజేశారు. అలాగే ఈ కార్యమనికి హాజరైనా తల్లులచే అలాగే పిల్లలచే ఆమె ప్రతీజ్ఞ చేయచడం జరిగింది. కార్యక్రమం లో ఫరూక్ నగర్ చెందిన అంగన్వాడీ టీచర్స్ కే. పుష్పలత. కే. వసంత డి. శోభారాణి నుశ్రత్ బేగం సి. కవిత రేణుక దేవి తదితరులు పాల్గొన్నారు..

## అన్నారుగూడెంలో ఘనంగా దొడ్డ కృష్ణయ్య 32 వ వర్ధంతి ...




**తల్లాడ అక్టోబర్ 07, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...** దొడ్డ కృష్ణయ్య నిత్యం ప్రజలతోనే ఉంటూ,కార్మిక, కర్షక,రైతు సమస్యలపై పోరాడుతూ ప్రజల ప్రజాపక్షపాతిగా మిగిలారని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు.

మంగళవారం అన్నారుగూడెంలో స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు అమరజీవి దొడ్డ కృష్ణయ్య 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దొడ్డ కృష్ణయ్య మరణించి 3 దశాబ్దాలు దాటిన నేటికీ ఇంత పెద్ద ఎత్తున ఆయన సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అంటే నిజంగా ఆయన ప్రజల మనసుల్లో ఏ స్థాయిలో ఉండిపోయారో ఈ ప్రజలను చూస్తుంటేనే అర్థమవుతుందని నిజంగా ప్రజల మనిషికి మరణం ఉండదని, వారెప్పుడు అమరులేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ,దివంగత అమరజీవి దొడ్డ కృష్ణయ్య సోదరుడు దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్, టౌన్ అధ్యక్షులు జివిఆర్, తేలూరి రఘు, పార్టీ జోనల్ చైర్మన్లు దిరిశాల దాసురావు,బద్దం కోటిరెడ్డి,కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల రామిరెడ్డి,మువ్వ మురళీధర్ రావు,మాజీ ఎంపీటీసీలు రుద్రాక్ష బ్రహ్మం,ఆదూరి వెంకటేశ్వరరావు నాయకులు , మాజీ సర్పంచ్ లు , తూము శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కోసూరి వెంకట నరసింహారావు, జొన్నలగడ్డ కిరణ్ బాబు, సొసైటీ డైరెక్టర్ సొసైటీ డైరెక్టర్ కటికి నరసింహారావు మిగిలిన గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## భద్రాచలం డిగ్రీ కళాశాలలో ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,**తెలుగు విభాగాధిపతి డాక్టర్ భారతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ ఆదిమ వాసుల కు రామాయణానికి చాలా దగ్గర సంబంధం ఉందని, రామాయణం ప్రతి ఒక్కరు చదువుకో దగ్గ నీతివంతమైనదని రచించిన ఆదికవి వాల్మీకి ధన్యుడని కొనియాడారు. డాక్టర్ కపిల భారతి మాట్లాడుతూ ప్రజలు ఎలా జీవించాలి, వారి నడవడిక, కుటుంబ బాధ్యతలు, ఆచరించవలసిన ధర్మ మార్గముల గురించి రామాయణం నిత్య పారాయణం అని ప్రస్తుతించారు. వాల్మీకి జీవిత చరిత్ర తెలియజేశారు. తెలుగు విభాగానికి చెందిన మరొక అధ్యాపకులు డాక్టర్ నందూరి రాంబాబు మాట్లాడుతూ రామాయణం ప్రకారం మనిషి జీవించినట్లయితే ప్రశాంతమైన జీవితం ఉంటుందని రామాయణంలో లేని ధర్మం లేదని అన్నారు సుబ్బరాజు గారు మాట్లాడుతూ ఆధునిక కాలంలో వచ్చిన రామాయణం సినిమా పాటలు గురించి వాటిలోని మాధుర్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపాల్ హవీల గారు, అక్కడ మీకు కోఆర్డినేటర్ హిమజ , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసిరి.

ఈ కార్యక్రమమునకు ముందు కళాశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి ప్రిన్సిపాల్ , డాక్టర్ కపిల భారతి గజమాలతో అలంకరించిరి.

# సనాతన ధర్మం పేరుతో న్యాయవ్యవస్థపై దాడి - భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ!



**నిన్న (అక్టోబర్ 6, 2025) భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘోర సంఘటనలో, ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఆర్. గవాయ్ .పై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండిస్తుంది.**

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**

ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదు – భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క మూలస్తంభాలపై, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భవిస్తునము.

ఆ లాయర్ రాకేష్ కిశోర్ అనే వ్యక్తి, "సనాతన ధర్మం అవమానించబడింది" అనే పేరుతో షూ విసిరిన ఘటన, మరియు తన చర్యకు దేవుడే ప్రేరణ అని చెప్పిన వాఖ్యాలు ౦ భారత సమాజంలో విస్తరిస్తున్న తప్పుడు మతపరమైన ప్రేరేపణలగా భావిస్తున్నము.

ఇలాంటి హింసాత్మక చర్యలు మన దేశం గర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమన్యాయం, సౌభ్రాదుత్వం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయి.

జ్ఞాన సైనికులుగా ప్రశ్నించాల్సిన సమయం ఇది:

సనాతన ధర్మం అంటే సుప్రీమ్ కోర్టు వంటి ఉన్నత సంస్థలపై దాడి చేయడమా?

ఇది కేవలం న్యాయమూర్తిపైనే కాదు, మన రాజ్యాంగ న్యాయవ్యవస్థ సార్వభౌమత్వంపై సవాలు!

సనాతన ధర్మం అంటే ప్రజల హక్కులను కాపాడే వ్యవస్థలపై దాడి చేయడమా?

న్యాయస్థానాలు ప్రజల న్యాయ హక్కుల రక్షకులు ౦ వాటిపై దాడి అంటే ప్రజలపై దాడి.

సనాతన ధర్మం అంటే, ప్రజలను మతపరంగా, జాతిపరంగా విడదీసి దేశ ఐక్యతను ధ్వంసం చేయడమా?

మతం, ధర్మం అనేవి ఐక్యతకు సాధనాలు, హింసకు కాదు.

మన నమ్మకాలు మనిషిని విభజించకూడదు ౦ పరస్పర గౌరవం నేర్పించాలి.

ఇటువంటి చర్యలు భారతదేశ లౌఖీకత్వానికి అవమానం మరియు భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడమే.

ఇసంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్, స్వేరోస్ అనుబంధ సంఘాలు ఖండించాల్సిందిగా ఆదేశిస్తూ, అన్ని మండల కేంద్రాలలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలపాల్సిందిగా కోరుతున్నాం. దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

స్వేరోస్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ ఈ కార్యక్రమంలో రాజేష్,ముస్తఫా, చెరుకుపల్లి కిరణ్ సంజయ్, సిద్దు, శ్రీనివాస్ ,సంజీవరావు,పాడిశాల వెంకన్న,గంధం వెంకటేశ్వర్లు, రాజేష్ కోలికపోగు తదితరులు పాల్గొన్నారు

## గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు...




● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
● పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :**గర్భధారణకు ముందు మరియు గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్దారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర రావు, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఫర్టిలిటీ సెంటర్ లలో చికిత్సకు అయ్యే ఖర్చు నియంత్రణ, రేట్ కార్డు ప్రదర్శన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రసూతి ఆసుపత్రిలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ పై బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.

చిన్నపిల్లల దత్తత కోసం సమాజంలో భారీ డిమాండ్ ఉందని, అనవసరంగా పిల్లలను చంపే సంస్కృతి పోవాలని, పుట్టిన తర్వాత దత్తత ఇచ్చేందుకు గల అవకాశాల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని స్కానింగ్ కేంద్రాలు ఎక్కడైనా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 946 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని తెలిపారు.

స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల అనుమతి జారీ చేసే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో లిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర రావు మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి. క్రింద నమోదు చేసే కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా అవసరమైన ఆధారాలు సేకరించాలని అన్నారు.

సమావేశంలో లిపోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పోలీస్ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కేసు నమోదు చేసే సమయంలో వీడియో రికార్డింగ్ సాక్ష్యాలతో పట్టుకోవాలని అన్నారు. గతంలో తప్పులు జరిగిన ఆసుపత్రులు మరో పేరుతో నడిపించే అవకాశం ఉందని, అటువంటి వాటిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ పీవో లు డా. చందు నాయక్, డా. సి. బిందు శ్రీ, డా. డి. రామారావు, డా. పి. వెంకట రమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శంకర్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. ఎస్. రెహానా బేగం, డా. ఎస్. మంగళ, డా. జి. అపర్ణ, జాగృతి ఎన్జీవో ఎం. కుముదిని, డిసిపివో టి. విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం ఎంపీటీసీబి2 టికెట్ ను స్థానికులకే కేటాయించాలి..

కాంగ్రెస్ మండల నాయకులు రావుల గోపిగౌడ్..



**తల్లాడ అక్టోబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం ఎంపీటీసీబి2 టికెట్ ను స్థానికులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రావుల గోపి గౌడ్ పార్టీ అధిష్టానానికి కోరారు. ఎంపీటీసీ2 లో స్థానికులు కాకుండా వేరే మహిళలకు ఇవ్వాలని పేర్లు బయటికి వస్తున్నాయని, అలాకాకుండా స్థానికులకే టికెట్ ఇవ్వాలని సూచించారు. గతంలో అన్నారుగూడెం నుంచి ఓ నేతకు టికెట్ ఇస్తే గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, అలా కాకుండా స్థానికులకే కేటాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. స్థానికులకు టికెట్ ఇవ్వకుండా వేరే వ్యక్తులకు ఇస్తే పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గ్రహించి స్థానికులకే ఎంపీటీసీ టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు.

## తెలుగుదేశం పార్టీ తల్లాడ జడ్పీటిసి అభ్యర్థిగా నారపోగు రాణి ...



**– తెదేపా జిల్లా నాయకులు కేతినేని హరీష్ వెల్లడి ...**

**తల్లాడ అక్టోబర్ 07 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తెలుగుదేశం ఎన్నికల సన్నాహ కసమావేశం తల్లాడ లో నిర్వహించారు రానున్న స్థానిక ఎన్నికలకు టిడిపి పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరిచంద్ర పిలుపునిచ్చారు.

తల్లాడ మండలంలో కేతినేని థియేటర్ ఆవరణలో మండల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు టిడిపి నాయకత్వం సంసిద్ధం కావాలని,అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకుగ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నుండి తల్లాడ జెడ్పిటిసి ఎస్సి కావటంతో బిల్లుపాడు గ్రామం నుండి నారపోగు రాణి కి అవకాశం ఇవ్వాలని



తెలుగు తమ్ముళ్లు , ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు,టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్న రామారావు, నారపోగు ప్రసాద్,గొడ్ల. వెంకటరత్నం,పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్,టెంట్ సురేష్ బాబు,మండల నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07, రుద్రంపూర్ మరియు మణుగూరు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల స్థితిని విపులంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏ టి సి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని స్పష్టంచేశారు.

రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు, ల్యాబ్ పరికరాల ఏర్పాటు, విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ మరియు సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు.

కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో ఏవైనా ఆలస్యాలు జరగకుండా, సమన్వయంతో ముందుకు సాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు . అవసరమైన సవరణలు తక్షణమే చేయాలని, కేంద్రాలు విద్యార్థుల శిక్షణ కోసం పూర్తిగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామవరం ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 07,కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయము నందు మంగళవారము శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ముందుగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సి%డ%ఎండి ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఆదేశాల ప్రకారం మన సింగరేణి వ్యాప్తముగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని అన్నారు. త్రేతాయుగంలో నివసించిన మహర్షి వాల్మీకి నారదుని నుండి రాముడి కథను నేర్చుకున్నాడని అతని మార్గదర్శకత్వంలో, అతను రామాయణ ఇతిహాసం రాశాడని అన్నారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామయణముగా మహా కావ్య రచన గావించిన ఋషి గా, సంస్కృత సాహిత్యములో పేరెన్నిక గల కవి అని , ఈయనను సంస్కృత సాహిత్యానికి ఆది కవిగా కూడా పిలుస్తారు అని, శ్లోకం అనే ప్రక్రియను వీరే కనుగొన్నారు అని, శ్రీరాముడు వంటి మహా పురుషుని జీవిత చరిత్రను మనవాళికి అందించిన మహాను బావుడిగా కొనియాడరు. రామాయణం యొక్క ముఖ్య ఉద్దేశం కుటుంబాలు సఖ్యత, సామరస్యంతో ఒక్కరినీ ఒక్కరూ గౌరవించుకుంటూ ఐక్యమత్యంతో జీవించాలని, తండ్రిని గౌరవించిన్న కొడుకుగా రాముడు, అన్న కోసం వనవాసం వచ్చిన తమ్ముడుగా లక్ష్మణుడు ఇలా ప్రతి ఒక్కరూ రామాయణంలో పెద్దవారిని గౌరవించుకుంటూ జీవించారని ఇదే స్ఫూర్తితో మనమందరం కూడా వారి వారి తల్లిదండ్రులను, సహోదరులను సహోదరీమణులను గౌరవించుకుంటూ ఉమ్మడి కుటుంబాలుగా జీవించాలని అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 156.50 లక్షల టన్నులు, ఏప్రిల్.2025 నుండి ఈరోజుకు 71.64 లక్షల టన్నులను ఉత్పత్తి చేయవలసి ఉండగా 72.43 లక్షల టన్నులను ఉత్పత్తి చేసి 79 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉన్నామని ఈ ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు సహకరించిన ఉద్యోగులకు అధికారులకు అలాగే యూనియన్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఏఐటియూసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహన్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంధి ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ నర్సీపట్నం పర్యటనలో ఏ మార్పూ ఉండదు

తాడేపల్లి:సి కె న్యూస్ ప్రతినిధి: పోలీసు ఆంక్షలతో ప్రతిపక్ష నేత వైయస్ జగన్ నర్సీపట్నం పర్యటనను అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈనెల 9న మాకవరపాలెంలో మెడికల్ కాలేజీని సందర్శించడంలో ఎలాంటి మార్పూ ఉండదని వైయస్ఆర్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. వైయస్ జగన్ నర్సీపట్నం పర్యటనకు అనుమతి లేదని అనకాపల్లి జిల్లా ఎస్పీ, విశాఖ సీపీ ప్రకటించిన నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత వైయస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గంలో నర్సీపట్నంకి వస్తుంటే భద్రత కల్పించలేమని పోలీసులు చేతులెత్తేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయనడానికి నిదర్శనం అని మండిపడ్డారు. జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న నాయకుడి పర్యటనకి భద్రత కల్పించడం పోలీసుల బాధ్యత కాదా అని ప్రశ్నించారు. వారం రోజులుగా ఉత్తరాంధ్రలో తీవ్రమైన వర్షపాత పరిస్థితులున్నా ఆయన్ను హెలిక్యాప్టర్ లోనే రావాలనడం చూస్తుంటే సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. ఇంకా వారేమన్నారంటే...

**వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే అక్కసుతోనే: పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు**

పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని, పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా డాక్టర్లుగా ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడాలని ఆకాంక్షించి మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టడమే కాకుండా 5 కాలేజీల నిర్మాణం కూడా పూర్తి చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి మరో రెండు మెడికల్ కాలేజీలు పాడేరు, పులివెందుల పూర్తయ్యాయి. విడతల వారీగా కాలేజీల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు నిధుల కొరత రాకుండా ముందు చూపుతో నాబార్డు నిధులతో టైఅప్ చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కాలేజీల నిర్మాణాలను పక్కన పెట్టింది. అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ఒక్క రూపాయి కూడా వాటికోసం ఖర్చు చేయకుండా పీపీపీ పేరుతో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి సిద్ధమైపోయింది. మెడికల్ కాలేజీలు పూర్తయితే వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే అక్కసుతో పేదలకు ఉచితంగా అందాల్సిన వైద్యాన్ని వారికి దక్కకుండా చేయడం దుర్మార్గం. ప్రభుత్వ బాధ్యతగా అందించాల్సిన ప్రజావైద్యాన్ని కార్పొరేట్ చేతుల్లో పెడుతూ పేదలకు వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చేస్తున్నారు. ప్రైవేటీకరణ పేరుతో 10 మెడికల్ కాలేజీలకి చెందిన ప్రభుత్వ సంపదను తన వారికి దోచిపెట్టడానికి సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలనను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

**ఆంక్షల పేరుతో జగన్ పర్యటనని అడ్డుకోలేరు**

విజయవాడ నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకి చేరుకుని అక్కడ్నుంచి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నంలోని మాకవరపాలెంలో ఉన్న మెడికల్ కాలేజీని సందర్శించడం జరుగుతుంది. భద్రత కల్పించలేమన్న కారణంతో ఉద్దేశపూర్వకంగా వైయస్ జగన్ పర్యటనని కట్టడి చేయాలని కుట్ర చేస్తున్నారు. ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కి ఉద్యమాలు కొత్తకాదు. ఎవరు ఎన్ని విధాలుగా కట్టడి చేసే కుట్రలు చేసినా ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఆయన ఖచ్చితంగా ప్రజల్లోకి వస్తారు. అందులో రెండో ఆలోచన లేదు. సుదీర్ఘ పాదయాత్ర చేసిన నాయకుడికి ప్రజల్లో తిరగడం కొత్తకాదు. మా నాయకుడి అనకాపల్లి జిల్లా పర్యటనకు సంబంధించి ప్రభుత్వానికి ముందుగానే సమాచారం ఇచ్చాం. అందుకు అనుగుణంగా పోలీసులు రోప్ పార్టీలను సిద్ధం చేసుకోవాలే కానీ, భద్రతా కారణాలను చూపించి చేతులెత్తేయడం ప్రభుత్వానికి అవమానకరం. గతంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ప్రతిపక్ష నేతగా రాష్ట్రంలో రోడ్డు మార్గంలో చాలాసార్లు పర్యటించారు. ఆ సమయంలో ఎలాంటి ఆంక్షలు విధించకుండా వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆయనకు భద్రత కల్పించింది. చంద్రబాబు కందుకూరు, గుంటూరు పర్యటనల్లో తొక్కిసలాట జరిగినా, పీలేరులో తెలుగుదేశం శ్రేణులు పోలీసులపై దాడులకు దిగి విధ్వంసం సృష్టించినా ఆయన పర్యటనలకు ఎక్కడా మేము అనుమతులు నిరాకరించలేదు. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన పర్యటనలకు సహకరించాం. కానీ వైయస్ జగన్ పర్యటనలపై ఉద్దేశపూర్వకంగానే ఆంక్షలు విధించడం, ఎలా రావాలో ఎక్కడికి రావాలో ప్రభుత్వమే చెప్పడం సిగ్గుచేటు. ఉత్తరాంధ్రలో వాతావరణం అనుకూలంగా లేదన్న విషయం ప్రభుత్వానికి, పోలీసులకు తెలిసి కూడా హెలిక్యాప్టర్‌లో రావాలనడం విడ్డూరంగా ఉంది. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా మెడికల్ కాలేజీకి చేరుకుని పరిశీలించిన అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడతారు. ప్రతిపక్ష నేత పర్యటన గురించి వైయస్ఆర్‌సీపీ తరఫున మూడు రోజుల క్రితమే ప్రభుత్వానికి, పోలీస్ శాఖకి సమాచారం ఇవ్వడం జరిగింది.

**వైయస్ఆర్‌సీపీ నాయకులపై ఆంక్షలు**

ప్రతిపక్ష నేత అనకాపల్లి వస్తుంటే ప్రభుత్వంలో వణుకు మొదలైంది. ప్రతిపక్ష నేత పర్యటనకు ఎవరూ వెళ్లకూడదని ఇప్పటికే నాయకులు నోటీసులిస్తున్నారు. కార్యకర్తలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎవరొస్తున్నారు? ఎంత మంది వస్తున్నారు? ఆధార్ నంబర్, కార్ నెంబర్ చెప్పాలని వేధిస్తున్నారు. హౌస్ అరెస్టులు చేయాలని చూస్తున్నారు. వైయస్ జగన్ లాంటి మాస్ లీడర్ వస్తుంటే లెక్కలేసుకుని కొంతమందినే అనుమతించాలని చూడటం అవివేకం. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు ప్రైవేటీకరిస్తుంటే ప్రతిపక్ష పార్టీగా చూస్తూ ఊరుకోవాలా? మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే విషయంలో తప్పు చేస్తున్నామన్న భావన ప్రభుత్వంలో ఉంది కాబట్టే వైయస్ జగన్ పర్యటనపై ఆంక్షలు విధించి అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ చేస్తున్న ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు. మాకవరపాలెంలో ఉన్న మెడికల్ కాలేజీని సందర్శించడం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఈ కార్యక్రమాన్ని ఆటంకపర్చవద్దని వైయస్ఆర్‌సీపీ తరఫున పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నాం.

**ప్రతిపక్ష నేత పర్యటనకు ప్రభుత్వమే భద్రత కల్పించాలి : పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)**

ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పర్యటనలో ఎలాంటి మార్పూ ఉండదు. ముందుగా ప్రకటించినట్టుగానే 9వ తేదీన మాకవరపాలెంలో మెడికల్ కాలేజీని సందర్శిస్తారు. కాలేజీ నిర్మాణం ఎంతవరకు పూర్తయిందో పరిశీలిస్తారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా మొండివైఖరితో ముందుకు వెళుతోంది. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ప్రతిపక్షపార్టీగా వైయస్ఆర్‌సీపీ ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే ఉండదు. వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తామని ప్రతిపక్ష నేత వైయస్ జగన్ స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుంచి కోటి సంతకాలను స్వీకరించి వైయస్ఆర్‌సీపీ తరఫున గవర్నర్‌ను కలుస్తాం. జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి పోలీసులు భద్రత కల్పించాలని పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నాం.

**జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు**

నర్సీపట్నంలో నిర్మాణం జరుగుతున్నది మెడికల్ కాలేజీయా కాదా అన్నది స్పీకర్ అడిగితే వైద్యారోగ్యశాఖ అధికారులు వివరాలు ఇచ్చేవారు. మాకిచ్చిన నోటీసుల్లో ఆ బిల్డింగుని సందర్శించాలంటే ఏపీ మెడికల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నుంచి అనుమతులు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నారు. అక్కడ నిర్మాణంలో ఉన్నది మెడికల్ కాలేజీయే కానట్టయితే ఏపీఎంఐడీసీ అనుమతులు తీసుకోవాలని ఎలా సూచిస్తున్నారో ఆయనకు తెలియదా? ఆయన తెలిసి మాట్లాడారో తెలియకుండా మాట్లాడారో మాకు అనవసరం. అయినా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వస్తానంటే ఆయనకు మెడికల్ కాలేజీల నిర్మాణానికి సంబంధించిన జీవోలు చూపిస్తాం. నిర్మాణాలు చూపిస్తాం.

# వీరాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా



అక్టోబర్ 07 (సి కే న్యూస్) చేగుంట /చేగుంట మండలం చందాయిపెట్ గ్రామం లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి గుడిలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు చందాయిపేట మాజీ ఎంపీటీసీ పబ్బ నగేష్ గుప్తా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ఉదయం గణపతి పూజ, నిర్వహించి,మరియు

పుణ్యహవాచనం, స్వామికి ఏకాదశ మన్యుస్తూ అభిషేకం, సిందూరం, ఆకు పూజ,మన్యుస్తూక హవనము, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు,చేసి అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం, నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి భక్తులకు, ఆలయ కమిటీ సభ్యులు సకల సౌకర్యాలు కల్పించారు, ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పండరి గుప్తా, నగేష్ గుప్తా, అచంపేట యాదగిరి, ఆనందాస్ ఆంజనేయులు, జుకంటి శోభన్, శిల బలేష్ గుప్తా, వెంకటేష్ గుప్తా, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకూ చంద్రబాబు వెన్నుపోటు

- వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని
- పవన్ కళ్యాణ్‌కు కలుగు నాయుడంటూ కొత్త పేరు



తాడేపల్లి: సీ కే న్యూస్ న్నికల ముందు సరసమైన ధరలకే నాణ్యమైన మద్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నకిలీ మద్యం సరఫరా చేస్తూ మందుబాబులకూ వెన్నుపోటు పొడిచారని వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్, లోకేష్.. గత 16 నెలలుగా ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సరసమైన ధరలకే నాణ్యమైన మద్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమిదే అని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఇక నుంచి కలుగు నాయుడు అని పిలవాలని అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఆయన.. ఆ కలుగు నుంచి బయటకు రారంటూ సెటైర్లు వేశారు. మంగళవారం మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ..‘చంద్రబాబు తనకు పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు. అప్పట్నుంచి ప్రతీ ఒక్కరికీ వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నాడు. 85 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం వేస్తాను అన్నాడు. కేవలం 40 లక్షల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. జగన్‌ను విమర్శించి.. ఇప్పుడు తల్లికి వందనంలో కోత పెట్టాడు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు వేస్తానని చెప్పారు. ఒక సంవత్సరం అయిపోయింది. రెండో సంవత్సరం కోతలు కోసి వైయస్ జగన్ వేసిన వారికే వేశారు. వైయస్ జగన్ వాహనమిత్ర వేసినప్పుడు హేళనగా నవ్వారు. ఈ రోజు సిగ్గు ఎగ్గు లేకుండా డ్రైవర్లందరికీ వెన్నుపోటు పొడిచాడు.

పేదలకు ఇళ్లు ఇస్తానని చెప్పాడు కొత్త ఇల్లు ఒక్కటి కూడా ఇవ్వలేదు, ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రజలకు పథకాలు అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మందుబాబులకు కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడు. పవన్ కళ్యాణ్‌ను ఇకపై కలుగు నాయుడు అని పిలవాలి. ఆ కలుగు నాయుడు కలుగులో నుంచి బయటకు రాడు. ఎన్నికలకు ముందు బయటకు వస్తాడు.. అరుస్తాడు, రెచ్చిపోతాడు. తలకాయ బాదుకుంటాడు.. ఊగిపోతాడు, తూగిపోతాడు, జుట్టు పీక్కుంటాడు. ఆడ పిల్లకు అన్యాయం జరుగుతుంటే.. అఘాయిత్యాలు జరుగుతుంటే కలుగులో నుండి బయటకు రాడు.

తలకాయ బాదుకుంటాడు.. జుట్టు పీక్కుంటాడు.. బాబు, పవన్‌ను ఇచ్చిపడేసిన పేర్ని నాని వైఎస్ జగన్ ఉన్నప్పుడు మెక్డొనాల్డ్ లేదు, బ్యాక్ పైపర్, మాన్షన్ హౌస్ లేదన్నారు. మరి ఇప్పుడు దొరికే మందు పేరేంటి.. చంద్రబాబు బ్రాండేనా?. టీడీపీ ప్రభుత్వం ఆఫ్రికా నుండి కొత్త ఫార్ములా తెచ్చి కొత్త మందు అమ్ముతున్నారు. సూపర్ సిక్స్ బ్రాండ్, స్పెషల్ స్టేటస్ బ్రాండ్ మందు అంటున్నారు. రాయలసీమలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 1, ఉత్తరాంధ్రలో కూడా ఉన్నాయని ఉందని ఎక్సైజ్ అధికారులే చెబుతున్నారు. టీడీపీ నాయకులను ఆఫ్రికా పంపి కల్తీ మద్యం తయారీ శిక్షణ ఇస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రజలారా మద్యం సేవించడం మానేయండి. లేదా త్రాగకుండా ఉండలేకుంటే మాత్రం కొన్న బార్ వద్దే వాసన చూసి గుర్తుపట్టి తీసుకెళ్లండి. మీ కుటుంబం ముఖ్యం.. కల్తీ మందు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు’ అని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిక



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తిమినేనిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నాదెండ్ల వెంకటేష్ టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సిగరెట్లు కోలాలు అమ్మడం ఆపేయండి: షారూఖ్






శీతల పానీయాల ప్రకటనలు, గుట్కా- పాన్ మసాలా ప్రకటనల్లో నటించడం షారూఖ్ లాంటి పెద్ద హీరోకి తగదని చాలా మంది విరుచుకుపడతారు. వేల కోట్ల నికర ఆస్తులున్న ఖాన్ ప్రజలకు హాని కలిగించే ఇలాంటి ప్రకటనల్లో నటించడం ద్వారా సంపాదించాలంటారా? అని చాలా మంది ప్రశ్నిస్తుంటారు.

అయితే దీనికి వ్యతిరేకంగా తాజా ఇంటర్వ్యూలో షారూఖ్ తార్కిక వాదన ఆశ్చర్యపరిచింది. ఒకవేళ కోలాలు తాగితే ప్రజారోగ్యానికి హానికరం అని భావిస్తే , మీరే వాటిని నిషేధించాలి. కానీ ప్రభుత్వాలకు ఆదాయం కావాలి.. అందువల్ల వీటిని నిషేధించరు. ఒకవేళ సిగరెట్లు తాగితే చిన్నారుల ఆరోగ్యానికి హానికరం అని భావిస్తే, వెంటనే వాటిని ప్రభుత్వం నిషేధించాలని కూడా ఖాన్ అన్నారు. శీతల పానీయాలు ప్రమాదకరమని మీరు అనుకుంటే, అవి మన ప్రజలను విషపూరితం చేస్తుంటే, భారతదేశంలో వాటిని తయారు చేయనివ్వవద్దు. ఇవన్నీ మీకు ఆదాయాన్నిస్తుంటే వాటిని ఆపడం లేదు. ఇవి ప్రభుత్వానికి ఆదాయం. అయినా నేను ప్రభుత్వం కాదు.. నా ఆదాయాన్ని ఆపవద్దు. నేను ఒక నటుడిని. నేను ఒక పని చేసి దాని నుండి ఆదాయం పొందాలి. నేను చాలా స్పష్టంగా ఉన్నాను. నా ఉద్దేశం ప్రకారం...మనం తప్పు అని అనుకున్న ప్రతిదీ ఆపేద్దామని కూడా ఖాన్ అన్నాడు.షారూఖ్ ఖాన్ తదుపరి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న %-%కింగ్%-% చిత్రంలో సుహానా ఖాన్ తో కలిసి నటిస్తున్నారు. అభిషేక్ బచ్చన్, దీపికా పదుకొనే, రాణి ముఖర్జీ, అర్షద్ వార్సీ, అనిల్ కపూర్ కీలక నటులు. షూటింగ్ ప్రస్తుతం పోలాండ్ లో జరుగుతోంది. కొన్ని నెలల క్రితం ఆయన ఒక ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స కోసం అమెరికాకు వెళ్లాల్సి రావడంతో షూటింగ్ కూడా కాస్త ఆలస్యమైంది. ఇటీవల జవాన్ లో తన నటనకు గాను జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్న ఖాన్ ఒక మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు.

## హీరోయిన్ గా శోభిత.. సరైన రోల్ దక్కిందట!






తెలుగు రాష్ట్రాల నుంచి ఇండస్ట్రీలోకి వచ్చిన ముద్దుగుమ్మల్లో శోభితా ధూళిపాళ్ల కూడా ఒకరన్న విషయం తెలిసిందే. తన టాలెంట్ తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. పాన్ ఇండియా రేంజ్ లో క్రేజ్ దక్కించుకుంది. టీనేజ్ లో మోడలింగ్ తో కెరీర్ స్టార్ట్ చేసిన శోభితకు.. మిస్ ఇండియా కిరీటం త్రుటిలో మిస్ అయింది.ఆ తర్వాత మిస్ ఎర్త్ అందాల పోటీల్లో పాల్గొని సత్తా చాటిన శోభిత.. రామన్ రాఘవ్ 2.0 అనే హిందీ చిత్రంతో నటిగా మారిన సంగతి విదితమే. అనంతరం చెఫ్, కళా కంది వంటి పలు సినిమాల్లో యాక్ట్ చేసిన అమ్మడు.. యంగ్ హీరో అడవి శేష్ మూవీ గూఢచారి మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.ఆ సినిమా హిట్ అయినా.. టాలెంట్ తో ఆకట్టుకున్నా అంతగా తెలుగులో అవకాశాలు రాలేదు. కాస్త గ్యాప్ తర్వాత మేజర్ లో నటించిన శోభిత.. మంకీ మ్యాన్ మూవీతో హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇక రీసెంట్ గా యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్యను వివాహం చేసుకొని అక్కినేని కోడలిగా మారిన ఆమె.. కెరీర్ పై మళ్లీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా రంజిత్ తో వర్క్ చేస్తుందని వార్తలు వస్తున్నాయి. మద్రాస్, కబాలి, సార్పట్టపరంపరై, తంగలాన్ లాంటి చిత్రాలతో విలక్షణ దర్శకుడిగా పేరుగాంచిన పా.రంజిత్.. వెట్టువమ్ టైటిల్తో ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా శోభిత నటిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.అయితే అది నిజమని ఇప్పుడు తెలుస్తోంది. పవర్ ఫుల్ రోల్ లో శోభిత కనిపించనున్నట్లు సమాచారం. దీంతో సరైన పాత్ర.. అక్కినేని కోడలికి దక్కినట్లే. యాక్టింగ్ పరంగా మంచి టాలెంట్ ఉన్న అమ్మడు.. వెట్టువమ్ తో ఆడియన్స్ ను ఆకట్టుకోవడం పక్కా అనే చెప్పాలి. త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం.

అ సినిమాలో నటుడు దినేష్ హీరోగా, ఆర్య విలన్ గా నటిస్తున్నారు. అట్టకత్తి చిత్రం తర్వాత వారి కాంబినేషన్ లో రానున్న మరో చిత్రంలో ఇప్పుడు శోభిత నటిస్తోంది. అశోక్ సెల్వన్, ఫహాద్ ఫాజిల్ సినిమాలో ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. పా రంజిత్ దర్శకత్వం వహిస్తూనే.. తన సొంత నిర్మాణ సంస?పై నిర్మిస్తున్నారు కూడా. రెండేళ్ల క్రితం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ నిర్వహిస్తున్నారు.

## ఐదు లక్షలు కాదు 200 రూపాయల ఫుడ్ చాలు!



సెలబ్రిటీ జీవితమంటే ఎంతో ఖరీదైంది. డిజైనర్ దుస్తులు..ఖరీదైన బంగ్లాలు.. ఖరీదైన కార్లు ఇలా ఒకటేంటి? తినే తిండి దగ్గర నుంచి పడుకునే మంచం వరకూ ప్రతీది బ్రాండ్ అయి ఉండాలి. అవి ఎంతో సౌకర్య వంతంగా ఉండాలి. లగ్జరీ లైఫ్ స్టైల్ అన్నది వారి జీవితాల్లో ఓ భాగంగా కనిపిస్తుంది. సెలబ్రిటీ పేరు ఎత్తగానే సామాన్యుడికి గుర్తొచ్చేది ఇదే. కానీ కొందరు సెలబ్రిటీలు మాత్రం ఎంతో డౌన్ టూ ఎర్త్ ఉంటారు. లగ్జరీ లైఫ్ స్టైల్ ని ఎంత మాత్రం ఇష్టపడారు. వీలైనంత సింపుల్ గా ఉండటానికి ఇష్టపడతారు.

**పాన్ ఇండియా బ్యూటీ ఇంత సింపుల్ గానా:**

అలాంటి వాళ్లలో తాను ఒకరిని అంటోంది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి. %-%కేజీఎఫ్%-% తో పాన్ ఇండియా హిట్ అందుకున్న బ్యూటీ తెలుగులో నాని %-%హిట్-3%-% తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఈసినిమా మంచి విజయం సాధించడంతో కొత్త అవకాశాలు బాగానే అందుకుంటుంది. తాజాగీ శ్రీనిధి శెట్టి ఎంత సింపుల్ గా ఉంటుంది? అన్నది వివరించింది. తన నెలవారీ ఖర్చులు ఐదు లక్షల వరకూ ఉంటాయా? అని ప్రశ్నిస్తే? అంతా అంటూ నోరెళ్లబెట్టింది. తాను స్విగ్గీ..జోమోటోలో ఆర్డర్ చేసే ఫుడ్ ఖరీదు 200 రూపాయలు ఉంటే చాలు అంటుంది.

**5 ఏళ్ల క్రితం జాకెట్ ఇప్పటికీ వాడుతున్నా:**

స్టార్ హోటల్ భోజనమే తనకు అవసరం లేదని తెలిపింది. తాను ఆర్డర్ పెట్టుకుంటే గనుక సింపుల్ బౌల్ లో ఫుడ్ అది 200 రూపాయలది అయితే చాలంది. బయటకు వెళ్లాలంటే ఖరీదైన కార్లు కూడా అవసరం లేదంది. ఊబర్..వోలా కార్లు బుక్ చేసుకుని బయటకు వెళ్లిపోతానంది. దుస్తుల విషయానికి వస్తే వందల జతలు అవసరం లేదంది. మంచి దుస్తులు కొన్ని కొనుకుంటుందిట.

వాటినే జాగ్రత్తగా వాడుకుంటుందిట. ఐదేళ్ల క్రితం కొన్న జాకెట్ ఇప్పటికీ వాడుతున్నట్లు తెలిపింది. ఒకసారి వేసిన దుస్తులు మళ్లీ వేయకూడదనే రూల్ తానెప్పుడు పెట్టుకో లేదని...ఆ డ్రెస్ నీట్ గా ఉన్నంత కాలం వాడుతానంది. ఇలా ఉండటమే తనకు ఇష్టమని తెలిపింది. చేతిలో డబ్బులన్నాయని దుబారా ఖర్చు చేయనంది. తాను సింపుల్ కుటుంబం నుంచి వచ్చానని...ఇద్దరు అక్కలు కూడా ఉన్నట్లు తెలిపింది. అలాగే తనకు ఇష్టమైన నటీమణుల్లో అనుష్క శెట్టి ఒకరంది. తాను కూడా చాలా సింపుల్ గా ఉంటుందంది. అనుష్కలో డౌన్ టూ ఎర్త్ క్వాలిటీ తనకు ఎంతగానో నచ్చుతుందని శ్రీనిధి శెట్టి తెలిపింది. ఈ బ్యూటీ నటించిన - తెలుసు కదా - చిత్రం ఈనెలలోనే రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే.